రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## జిల్లా స్థాయి వడ్డెర సంఘం కమిటీ ఏర్పాటు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
వడ్డెర సంఘం జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.వికారాబాద్ నియోజకవర్గం నుండి విఆర్ అంజయ్య ,పరిగి నియోజకవర్గం నుండి ఎల్లయ్య ,తాండూర్ నియోజకవర్గం నుండి లక్ష్మి కొండగల్ నియోజకవర్గం నుండి శ్రీనివాసుకు సోమవారం కలెక్టర్ చేతుల మీదుగా నలుగురు కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందించడం జరిగిందన్నారు.ఈ వడ్డెర సంఘం డిస్టిక్ లెవెల్ కమిటీ సభ్యులు వారి సంఘానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం మరియు ప్రముత్వం నుండి వచ్చే పథకాలను వారి సంఘం సభ్యులకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గతంలో కూడా నాయి బ్రాహ్మణ,రజక కమి టీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా వడ్డెర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో నోచుకోని బిటి రోడ్లు

### -మోక్షం ఎప్పుడో అంటూ పలువురు ఆవేదన


మెదక్‌పల్లి నుంచి వెంకట్రావుపేట వెళ్లే రోడ్డు పరిస్థితి


మిగిలిపోయిన బల్కులపల్లి నుంచి చింతలపల్లి వెళ్లే రోడ్డు

**తలకొండపల్లి మార్చి27,ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అన్ని ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తుందంటు పలువురు జిల్లా,రాష్ట్ర నాయకులు తెలుపుతున్నప్పటికి అందుకు ఏమాత్రం పోంతన లేకుండా గ్రామాల రోడ్లు ఉన్నాయి.ప్రతి గ్రామంలో రోడ్డను కలుపుతూ మరో గ్రామానికి మధ్య రోడ్డును బీటి రోడ్డుగా మారుస్తామంటు అధికారులు ,ప్రజాప్రతినిధులు చెప్పుతున్న ఇంకా కొన్ని గ్రామాల్లో మట్టిరోడ్లతో ప్రజలను వెక్కిరిస్తు ఉంటున్నాయి.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ఇలాంటి రోడ్లు ఇంకా ఉన్న ఎవ్వరు పట్టించుకోవటం లేదంటు పలువురు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.తలకొండపల్లి మండలంలో గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండడంతో జిల్లా కేంద్రానికి చాలా దూరంగా మారుములా మండలంగా ఉండేది.దాంతో జిల్లా నుండి రావాలసిన నిధులు రాలేక పోతున్నాయంటు ఆవేదనతో కొంత మంది నాయకులు జిల్లాల పునర్వ్యవస్థకరణలో భాగంగా తలకొండపల్లి మండలంలో పాటు ఆమనగల్లు,కడ్తాల్, మడ్గుల మండలాలను మహబూబ్‌నగర్ జిల్లా నుండి వేరు చేసి రంగారెడ్డి జిల్లాలోకి మార్పించారు.దాంతో జిల్లాలో అధిక నిదులు ఉంటాయని వెనకబడ్డ మండలాలు త్వరగా అభివృద్ధి సాధిస్తాయింటూ...అందరు ఆశించారు.కాని వారు అనుకున్న స్థాయిలో నిధులు రాక అభివృద్ధికి నోచుకోక పోతున్నట్లు పలువురు మండల ప్రజలు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.తలకొండపల్లి మండలంలో మొత్తం 32 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికి అన్ని గ్రామాలకు అనుసందానంగా బిటి రోడ్డు లేకపోవడంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.మండలంలో మెదక్‌పల్లి నుంచి గడ్డమీది తండా మీదుగా వెంకట్రావుపేట్ రోడ్డు సుమార్ 6 కిమి దూరం ఉన్నప్పటికి బిటి రోడ్డు లేక కంకర లేచి రోడ్డులో ప్రయాణించవలసి వస్తుంది.గత కాంగ్రెస్ హయాంలో మాజీ కేంద్ర మంత్రి చొరవతో మట్టి రోడ్డుగా ఉన్న ఈ రోడ్డును కంకర రోడ్డుగా మంజూరు కావటంతో కంకరతో పూర్తి చేశారు.దాంతో కంకర పరిచి 10 సంవత్సరాలు దాటుతుండటంతో రోడ్డుపై కంకర లేచి కనిసం పాదాచారులు సైతం నడవలేని పరిస్థితి నెలకొంది టూ విల్లర్,ఫోర్ విల్లర్ వాహనాలు రావాలంటేనే అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు ఇక్కడి ప్రజలు చెప్పుకుంటున్నారు.అదే మారిగా మండలంలోని బల్కులపల్లి నుంచి గట్టుఇప్పలపల్లి వరకు మట్టి రోడ్డు ఉన్నప్పటటికి బల్కులపల్లి నుంచి దొంగ రోడ్డు వరకు బిటి రోడ్డును పూర్తి చేశారు.కాని ఆమనగల్లు మండలం చింతల పల్లి నుంచి బల్కులపల్లి వరకు బిటి రోడ్డు నిర్మించిన మధ్యలో 1 కిమి దూరం బిటి రోడ్డుని వదలి పెట్టారు.దాంతో మొత్తం బిటి రోడ్డు కాకుండ కంకర రోడ్డు కాకుండా పోయిందని పలువురు తండా ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.3వ.వార్డు గట్టుఇప్పలపల్లి నుంచి చౌదర్‌పల్లి వెళ్ళే రోడ్డు సుమారు 5 కిమి దూరం ఉన్న రోడ్డు మట్టి రోడ్డుతోనే సరిపెట్టుకోవాల్సి ఉంటుంది.దొంగ రోడ్డు నుంచి మిగిలిన గుట్టఇప్పలపల్లి రోడ్డును బిటి రోడ్డుగా పూర్తి చేయాలని పలువురు డిమాండ్ చేస్తూన్నారు.నాలుగవ రోడ్డుగా మండల కేంద్రానికి అతి సమిపంలో ఉండే తలకొండపల్లి నుంచి రాంపూర్ వెళ్లి రోడ్డు మట్టి రోడుతోనే కాలం వెళ్లదిస్తుంది.మధ్యలో 3 కి.మి దూరం బిటిగా మారినప్పటికి మిగిలిన 3 కి.మి దూరం గుంతల మాయంగా ఉన్న ప్రతి రోజు మండల కేంద్రానికి ఇబ్బందులు పడుతు రావాల్సి ందే నాటు పలువురు రాంపూర్ గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు.ఏది ఏమైన మండలంలో మిగిలిపోయిన మట్టి రోడ్డును బిటి రోడ్డుగా మార్చేందుకు ప్రజాప్రతినిధులు,అధికారులు కృషి చేయాలని లేనిచో ఎప్పటిలాగానే ఇబ్బందులకు గురి కావల్సి ఉంటుందని పలువురు ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.ఈ సంవత్సరంలోనైన మండలంలో మిగిలిపోయిన మట్టి రోడ్లను బిటి రోడ్డుగా మార్చేందుకు మోక్షం లభించాలని పలువురు మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజల నుండి వారి సమస్యలపై 288 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు.వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్,జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో

చేవెళ్ల మార్చి 27,ప్రభాతవార్త : ప్రజావాణిలో స్వకరించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతి రావు అదికారులకు అదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారినుండి పిర్యాదులను తీసుకున్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతి రావు అదికారులకు సూచించారు. సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినఅధికారులపై చర్యలు తీసకుంటామన్నారు. ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు 80 పిర్యాదులు చేశారు.


ప్రజావాణిలో పిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతి రావు

# ఓవర్‌లోడ్‌లతో సుద్ద రవాణ !

**పెద్దేముల్, మార్చి 27, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలంలోని మారెపల్లి, తింసాన్‌పల్లి, రుద్రారం, గోపాల్‌పూర్ తదితర గ్రామాలలో సుద్ద ఘనులుఉన్నాయి. ప్రస్తుతం సీజన్ కావడంతో ఘనుల నుంచి సుద్దను తీసి రవాణ కొనసాగిస్తున్నారు. అయితే లారీలలో గాని,టిప్పర్లలో గాని పరిమితితో కూడిన సుద్ద రవాణ చేసేటప్పుడు తాడుపాల్ (తాడుపత్రి)ను తప్పనిసరిగా ఉపయోగించాలి, కాని అట్టి నిబంధనలను పాటించకుండా ఓవర్‌లోడ్‌లతో టిప్పర్లలో, లారీలలో రవాణ సాగిస్తున్నారు. ఓవర్‌లోడ్ సుద్ద ఉండటం వల్ల అక్కడక్కడ రొడ్డుపై ఉన్న చిన్న గుంతల వద్ద, స్పీడు బ్రేకర్ల వద్దసుద్ద పెళ్ళలు రొడ్డుపై పడుతున్నాయి. దీంతో వాహనదారులు, పాదచారులు, వ్యవసాయ దారులు ప్రమాదం బారిన పడుతున్నారు. అంతే గాకుండాఓవర్ స్పీడ్‌తో టిప్పర్లను నడపడం వల్ల, ఇతర వాహనాలను సైడ్ కొట్టడం వల్ల కూడా సుద్దంత రొడ్డుపై పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఆదివారం రాత్రి మంబాపూర్ చౌరాస్తాలో గల ప్రధాన రొడ్డుపై సుద్దంత పడటంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇతర వాహనాలు పోయినప్పుడు సుద్ద గాలిలో కలిసి వాహనదారుల, పాదచారుల కళ్ళలో పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే పగటి పూట రవాణ చేయకుండా సుద్దను రాత్రిళ్ళు తరలించడంలో మతలబు ఏమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబందిత అధికారులు నిద్రావస్థలో ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఓవర్‌లోడ్‌లతో రాత్రిళ్ళు రవాణ చేస్తున్న, తాడ్ పాల్‌ను వాడకున్న, అధికారులు చోద్యం చూస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఓవర్‌లోడ్‌లతో తాడ్‌పాల్ లేకుండా చేస్తున్న సుద్ద రవాణను అరికట్టెందుకు ఉన్నతాధికారులైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


మంబాపూర్ చౌరాస్తాలో సుద్దమయమైన ప్రధాన రొడ్డు

## కెసిఆర్ నాయకత్వంలో మున్సిపాలిటీలు అన్ని రంగాల్లో అభివృద్ధి

**కీసర,మార్చి27,ప్రభాతవార్తః**
ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వివిద వార్డులలో పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు.నాగారం రోడ్డు నుండి కీసర రోడ్డు వరకు ఎల్ఆర్ఎస్ నిధులు 9 లక్షల 20 వేలతో బిటి రోడ్డు పనులు,20వ వార్డులో ఎల్ఆర్ఎస్ నిధులు 10 లక్షలతో హిందూ స్మశాన వాటిక ప్రారంభించారు.6వ వార్డులో శిల్పనగర్ కాలనీలో ఎల్ఆర్ఎస్ నిధులు 90 లక్షలతో ఏర్పాటు చేసిన పార్కును ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ యావత్తు దేశం తెలంగాణ అభివృద్ధి వైపు చూస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాకే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.దేశం మొత్తం సంక్షేమ పధకాలు అమలు ఎలా సాధ్యమవుతుందంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని,తెలంగాణను అంతలా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ మనకు దొరకడం మన అదృష్టమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పధకాలు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పూర్తి స్దాయిలో అమలు పరచడంలో చైర్మన్‌ల కృషి ఉందని,ఆదే స్ఫూర్తితో మున్సిపాలిటీలను అభివృద్ధి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,మున్సిపల్ కమీషనర్ వాణిరెడ్డి,వైస్ చైర్మన్ బండారి మల్లేష్,కౌన్సిలర్లు,కొమురెల్లి సుధాకర్‌రెడ్డి,బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, గూడూరు సబిత అంజనేయులుగౌడ్,అన్నంరాజు లావణ్య శ్రీనివాస్,కౌకుట్ల అనంతరెడ్డి,కౌకుట్ల మమత క్రిష్ణరెడ్డి,కొట్టె దివ్య,ర్యాల ప్రియాంక,మోకు రేణుక జగన్‌మోహన్‌రెడ్డి,మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి,పంగ హరిబాబు,సుర్వి శ్రీనివాస్‌గౌడ్,అన్నంరాజు సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.


నాగారం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి,మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

## కాంగ్రెస్ పై కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్న బిజెపి..

### -రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడం సరైంది కాదు...

### -మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్


నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్

**వికారాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:**
దేశం కోసంప్రాణాలర్పించిన గాంధీ కుటుంబం వారి త్యాగం భారతదేశంలోని ప్రతి అణువణువులో ఉందని, అలాంటి గొప్ప కుటుంబంపై కుట్రపూరిత రాజకీయాలు బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మాజీమంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడాన్ని నిరస్తూ సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని అంబెద్కర్ చౌరస్తా వద్ద మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, న్యాయంకోసం ఎందాకైనా పోరాటం చేస్తామని, ఆదాని అక్రమ ఆస్తుల ు పార్లమెంట్‌లో ప్రశ్నించడం వల్ల రాహుల్ గాంధీ పై బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. మోడీకి రాహుల్ ని చూస్తే భయం వేస్తుందని, భారత్ జోడోయాత్రతో దేశం మొత్తం రాహుల్ చరిష్మా పెరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీని చూస్తే బీజేపీ వణికి పోతుందని, అందుకే కాంగ్రెస్ పార్టీ నాయకుల పై ఆంక్షలు పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సారి ఎన్నికలు జరిగితే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారం చేపడితే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలిసి, ఆయనపై సభ్యత్వం రద్దు వేటు వేశారని అన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆ దిశగా పార్టీ బలోపేతాని శాయశక్తుల కృషి చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆకృత్యాలను ప్రజలు ఇంకా భరించే స్థితిలో లేరని, అటు దేశంలో బీజేపీ పాలనకు ప్రజలు చరమ గీతం పడతారని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పేదవారి పై అప్పుల కుప్ప పెట్టి, బడా పెట్టుబడి దారుల అప్పులను మాఫీ చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ కు నిమ్మ రసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమేశ్‌మహారాజ్, సత్యనారాయణ, కిషన్‌నాయక్, రత్నారెడ్డి, నర్సిములు, కృష్ణరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు చామల రఘుపతిరెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, సతీష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, వహీద్‌మియా, రాజశేఖర్ రెడ్డి, రవీందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
జిల్లాలో ఏప్రిల్ 3వ తేది నుండి ప్రారంభం కాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకదేవి ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 74 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం 9 : 30 నుంచి మధ్యాహ్నం 12 : 30 గంటల వరకు పరీక్ష సమయం నిర్ణయించబడింది.ఫిజికల్ సైన్స్,బయోలాజికల్ సైన్సు మరియు కాంపోజిట్ తెలుగు కోర్సు రాసే విద్యార్థులకు మరో 20 నిమిషాల సమయం అదనంగా ఇవ్వడం జరిగిందన్నారు.5 నిమిషాలు ఆలస్యంగా అనగా ఉదయం 9.05 వరకు విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. విద్యార్థులందరికీ ఇప్పటికే హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో ఉంచడం జరిగిందని, కాబట్టి వారి వారి పరీక్ష కేంద్రాలను ముందుగానే తెలుసుకొని ఒక గంట ముందుగా విద్యార్థులందరూ పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సిందిగా ఆమె తెలియజేశారు.విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష రాసేందుకు అన్ని పరీక్ష కేంద్రాలలో తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని,విద్యార్థులందరూ కూడా వేసవికాలన్ని దృష్టిలో ఉంచుకొని తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిందిగా కోరారు. ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని నెంబరుకు 08416 -235245 ఫోన్ చేయగలరు.జిల్లాలో పరీక్షలకు బాలురు 6987,బాలికలు 6740 మొత్తం 13727 విద్యార్థులు హాజరు కావడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సందర్భంగా తెలియజేసినారు.

## మేడ్చల్ కలెక్టరేట్‌లో ప్రజావాణి

### -ప్రజల నుంచి అందిన 108ధరఖాస్తులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 27, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 108ధరఖాస్తులు అందినట్లు డిఆర్‌ఓ లింగ్యానాయక్ పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిశీలించి జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్‌డిఓ పద్మజారాణి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న డిఆర్‌ఓ లింగ్యానాయక్,పాల్గొన్న అధికారులు

## వైభవంగా శ్రీవారి చక్రస్నానం...

### -ముగిసిన శ్రీమహాలక్ష్మి వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు


స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

**కొడంగల్,మార్చి 27ప్రభాతవార్త**
ఏడుకొండల వెంకట రమణ గోవిందా... శ్రీనివాసా గోవిందా..శ్రీవెంకటేశ గోవిందా... భక్తవత్సలా గోవిందా..భాగవత ప్రియ గోవిందా..అంటు భక్తుల సందడితో అత్యంత వైభవంగా ఈనెల 18 నుంచి ప్రారంభమైన కొడంగల్ శ్రీమహాలక్ష్మి వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారం శ్రీవారి చక్రసాన్నంతో ముగిశాయి.ఉదయం 8 గంటలకు పద్మావతి వెంకటేశ్వర స్వామివారికి సతీసమేతంగా పల్లకి ఉత్సవం నిర్వహించారు.బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు వరహస్వామి ఆలయం ఆవరణలో వెలసిన కోనేరులో స్నపన తిరుమంజనం చేపట్టి స్వామివారికి చక్రస్నానాన్ని తిరుమల తిరుపతి దేవస్దానం అర్చకులు బాలాజీ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్వామివారి చక్ర స్నానంలో భాగంగా కోనేరులో స్నానాలు ఆచరిస్తే శుభం జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసంతో కోనేరులో స్నానాలు చేసేందుకు పోటీపడ్డారు. అనంతరం శ్రీవారి తీర్ధవారి పల్లకీ ఉత్సవం అవబృథము,రోహిణీ ఆస్థానం, తిరుచ్చి ఉత్సవం,ద్వజారోహణం కార్యక్రమాలను నిర్వహించారు.9 రోజులుగా తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాల మాదిరిగా రోజుకో వాహనంపై స్వామివారు భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తు అంగరంగ వైభవంగా కొనసాగిన ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ఇక రాత్రి వేళల్లో బాలాజీ పాడుతా తీయగా పాటల పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.బ్రహ్మోత్సవాల్లో స్దానిక ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలతో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.జాతర స్దలంలో ప్రతిరోజు నిర్వహించిన స్వామివారి దర్శనంతో పాటు భజన పాటలతో కొడంగల్ ప్రాంతం గోవిందా నామస్మరణలతో మారుమ్రోగింది.ఈ ఉత్సవాలకు కొడంగల్ పరిసర గ్రామాలతో పాటు తాండూర్,పరిగి, మహబుబ్‌నగర్, హైద్రాబాద్,యాద్గిర్,గుల్బర్గ,షోలాపూర్,జహీరాబాద్ తదితర ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఇందుకు ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, వెంకటరత్నం, రాజేందర్,ప్రశాంత్,నందారం అనురాధ,గోపాల్,మురారి వశిష్ట,బాల్‌ప్రకాష్, రాంరెడ్డి,ఈవో బాల్‌రాజు తదితరులు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## తెలంగాణ పథకాలతో పేదలకు భరోసా


లబ్దిదారులకు చెక్కులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, మార్చి27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తున్నాయని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ సర్కారు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టగా అందులో కొన్ని పథకాలు పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని ఆయన కొనియాడారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సిఎం రిలిఫ్‌ఫండ్‌లు పథకాలు ఆర్థిక చేయూతనందిస్తున్నాయని ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదిక భవనంలో సోమవారం తహాశీల్దారు జ్యోతి అధ్యక్షతన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జడ్పిటీసీ అనురాధపత్యానాయక్, వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈసంధర్బంగా ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణి సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బిఆర్ఎస్ పనితీరుపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశంలో ఏరాష్ట్రంలో అమలు కాని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గడిచిన 9ఏళ్ళ కాలంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గడపకు చేరుకుంటున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో భరోసా ఇస్తున్నాయన్నారు. సమర్థ, సుస్థిరవంతమైన పాలన బిఆర్ఎస్ పార్టీకే సాధ్యమని ఎమ్మెల్యే కొనియాడారు. జాతీయ రాజకీయాలలో కూడా బిఆర్ఎస్ పార్టీ తమదైన శైలిలో రాణించి దేశాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ నిట్టనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, మున్సిపాలిటీ పార్టీ కన్వీనర్ పత్యనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, కౌన్సిలర్ కమటం రాధమ్మవెంకటయ్య, జయరాంనాయక్, ఎంపిటీసీలు దోనాదుల కుమార్, సరితపంతునాయక్, పార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, అప్పం శ్రీను, లాలయ్యగౌడ్, చుక్క నిరంజన్‌గౌడ్, అనుముల రమేశ్, రమేశ్ నాయక్, టి.రామకృష్ణ, జంతుక కిరణ్, భీమయ్య తదితరులు ఉన్నారు.

### సమన్వయంతో మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి....

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖల మంత్రివర్యులు కెటిఆర్ పర్యటనను పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏప్రిల్3న మంత్రి కెటిఆర్ ఆమనగల్లు మండల కేంద్రంలో పర్యటించి టియుఎఫ్ఐడిసి రూ. 15కోట్ల నిధులతో ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నిర్మాణం జరుపుకున్న సిసి రోడ్లను మంత్రి ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఆమనగల్లు పట్టణంలో పార్టీ శ్రేణులతో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కెటిఆర్ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయనున్నారని వివరించారు. మంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీలోని అన్ని విభాగాలు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.

## ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే ప్రగతికి బాటలు

-సిమెంట్ రోడ్డు నిర్మాణ ప్రారంభోత్సవంలో జడ్పివైస్ చైర్మన్



నందిగామలోని ఎల్లమ్మ రాళ్లలోని కాలనీలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న జడ్పివైస్ చైర్మన్ తదితరులు

**నందిగామ మార్చి27,ప్రభాతవార్త :** అభివృద్ధికి మార్గదర్శి,ప్రగతికి దిక్సూచిగా షాద్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సహాయ సహకారంతోనే పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్నామని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.సోమవారం నందిగామ మండల కేంద్రంలోని ఎల్లమ్మ రాళ్లలోని కాలనీలో ఎన్ఆర్ఇజీఎస్ నిధులు రూ.10లక్షలతో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకొండ కుమార్ గౌడ్,వార్డు సభ్యులు ఈశ్వర్ యాదవ్,బి.శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చెన్నగల్ల సంజీవ,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అప్పరెడ్డి గూడలో ముదిరాజ్ గ్రామ కమిటీ ఎన్నిక



అప్పరెడ్డిగూడ గ్రామంలో నూతన గ్రామ కమిటీ ఎన్నికైన నాయకుల దృశ్యం

**నందిగామ మార్చి27, ప్రభాతవార్త :** నందిగామ మండలం అప్పరెడ్డిగూడ గ్రామంలో సోమవారం మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మేకం రాజు ముదిరాజ్ యువత అధ్యక్షుడు ఈట మల్లేష్,ఉపాధ్యక్షుడు కావలి నరేష్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా సబ్బా కుమార్,యువత అధ్యక్షుడిగా రాఘవేందర్ ముదిరాజ్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మేకం రాజు మాట్లాడుతూ...హక్కుల సాధన కోసం వెనకబడిన ముదిరాజ్‌లంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.

## తండాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వం లక్ష్యం

-జడ్పీటిసి దశరథ్ నాయక్



భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

**కడ్తాల్,మార్చి 27 ప్రభాతవార్త :** తండాలను అభివృద్ధి చేయడమే కెసిఆర్ లక్ష్యమని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. లంబాడ తండాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సోమవారం కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాల కల్చరల్ భవన నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ హంసమోత్యా, ఉపసర్పంచ్ శారద పాండు, నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. బిల్డింగ్ నిర్మాణానికి ఎంపి నిధుల నుండి 5 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, ఎంపిటిసి ప్రియా రమేష్, సర్పంచ్‌లు లక్ష్మీనరసింహారెడ్డి, విజయలక్ష్మి శంకర్, మాజీ ఎంపిపి సువాలి పంతు, డైరెక్టర్ సేవ్యానాయక్, వార్డు సభ్యులు శ్రీనునాయక్, భీమన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, బాబా, నాయకులు భిక్యానాయక్, పకీర, రాజు, శ్రీను, సేవ్య, పత్య, ఇర్షాద్ లక్ష్మణ్, గ్రామ కమిటి అధ్యక్షుడు పాండునాయక్, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాలికలు చదువుకుంటేనే అభివృద్ధి సాధ్యం

-అలూరు సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు



బాలికలకు కెక్ కట్ చేసి నూతన వస్త్రాలను అందజేస్తున్న అలూరు సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు

**చేవెళ్ల మార్చి 27,ప్రభాతవార్త** బాలికలు చదువుకుంటేనే అభివృద్ధి సాధ్యపడుతుందని అలూరు సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు అన్నారు. సోమవారం అలూరులో బేబి బచావో.. బేబి పఢావో.. కార్యక్రమంను నిర్వహించారు.కిశోర బాలికలకు హెచ్‌బి టెస్టులు చేపించి,సంవత్సరం నిండిన పిల్లలకు కెక్ కట్ చేసి నూతన వస్త్రాలను అందజేశారు.3 నెలల పాపకు తోట్టెల కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా అలూరు సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు మాట్లాడుతూ బాలికలు పరిశుభ్రతను పాటించాలని, పోషకాహారంను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శోభరాణి, సూపర్ వైజర్ శకుంతల, అంగన్‌వాడి టీచర్‌లు తదతరులు పాల్గోన్నారు.

## సీతారాముల కళ్యాణ కరపత్రాలు విడుదల

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 27,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలో ఈ నెల 30వ తేదిన నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన కరపత్రికలను సోమవారం కమిటి సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సీతారామస్వామి కళ్యాణోత్సవంలో భాగంగ శోభయాత్ర, కోలాటం, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కళ్యాణోత్సవంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకటాక్షాలు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడ వెంకటస్వామి, ఉప సర్పంచ్ అనిల్, మచ్చ సుధాకర్‌రావు, ఆకారపు నాగరాజు, కోనెరు శ్రీనివాస్, రవి, రామ్ లక్ష్మన్, నరేందర్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న సభ్యులు

# సకాలంలో రుణాలు చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలి: రాజేందర్‌రెడ్డి

**యాచారం, మార్చి 27 ప్రభాతవార్త** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుండి రైతులు తీసుకున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించి సంఘాన్ని జిల్లా స్థాయిలో ఉత్తమంగా తీర్చిదిద్దాలని పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయంలో సహకార సంఘ సర్వసభ్య సమావేశం సీఈవో ముమ్మిడి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న చైర్మన్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎంతగానో తోడ్పతున్నాయన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, రుణాలు అందిస్తున్నాయన్నారు. అదే విధంగా రైతులు కూడా సహకార సంఘాల బలోపేతానికి సహకరించాలని కోరారు. కార్యాలయం ముందు ఉన్న పాత భవనాన్ని తొలగించి రూ. 54 లక్షల నిధులతో అన్ని సౌకర్యాలతో నూతన గోదాం నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా మాల్‌లో కూడా గోదాం నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, డైరెక్టర్లు మక్కలపల్లి స్వరూపా శ్రీనివాస్, మద్దెల శశికళ, కొండాపురం కలమ్మ, మధుకర్‌రెడ్డి, మల్లారెడ్డి, నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.




సంఘ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చైర మ్న్ రాజేందర్‌రెడ్డి

# కనీసం అంబులెన్స్‌లకైనా దారి వదలండి

### - రైల్వే అధికారులను చర్చించిన యాదగిరియాదవ్



రైల్వే అధికారులతో మాట్లాడుతునన సీనియర్ నాయకుడు నడికూడ యాదగిరి

**షాద్‌నగర్, మార్చి 27, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని 22వ వార్డు పరిధిలో రైల్వే స్టేషన్ సమీపంలో ఉంటున్న గరీబోళ్ల ఇండ్లకు వెళ్లడానికి కనీసం అంబులెన్స్‌లకైనా దారి వదలండి అంటూ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నడికూడ యాదగిరియాదవ్ రైల్వే అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన స్థానిక రైల్వే అధికారి ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు నడికూడ యాదగిరియాదవ్ మీడియాతో మాట్లాడుతూ.... షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22 వార్డులో స్థానిక రైల్వే స్టేషన్ కోటర్స్ వెనుక భాగంలో రైల్వే ప్రహారి గోడ నిర్మిస్తుండటంతో ఎన్నో ఏళ్లుగా ఇక్కడే ఉంటున్న సుమారు 40 కుటుంబాల ఇళ్లకు దారి లేకుండపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రాణపాయ స్థితిలో ఉన్నప్పుడు అంబులెన్స్‌లు సహితం వెళ్లలేని స్థితిలో ఉందని ఆయన అన్నారు. ఇకనైనా ఈ గరీబోళ్ల స్థితిని చూసి రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగే విధంగా చూడలని, కనీసం అంబులెన్స్ వాహనం పట్టేంత దారినైనా వారికి కేటాయించాలని రైల్వే అధికారులను కోరామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రావణ్‌కుమార్, నర్సింహులు యాదవ్, విప్పరి నరేష్, అలీ, ఉదయ్, హరి తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం తెలంగాణ ప్రభుత్వం : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, మార్చి 27, (ప్రభాతవార్త) :** దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యం కాని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో వంద శాతం సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల కేంద్రంలోని నూర్ ప్యాలేస్‌లో పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా హజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులనుద్దేశించి మాట్లాడుతూ.... పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలకు, నాయకులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ప్రతి గడపకు బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీల మాయ మాటలకు ప్రజలు మోసపోకుండా వారిని ఎప్పటికీ అప్పుడు అప్రమత్తం చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్, జడ్పీటీసీ తాండ్రవిశాల శ్రావణ్‌రెడ్డి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు



ఆలయ హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**కడ్తాల్,మార్చి 27 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో సోమవారం రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ ప్రణీత్ ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ సిరోలి పంతునాయక్, ఈఓ స్నేహలత ఆధ్వర్యంలో 40 రోజుల హుండి లెక్కింపులో భాగంగా రూ. 6,67,231 (ఆరు లక్షల అరవై ఏడు వేల రెండు వందల ముప్పై ఒక్క రూపాయల ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు ఆర్‌పి భాస్కర్, వి. అరుణ్, ముఖ్య అర్చక మాదారం యాదగిరి, సిబ్బంది ఎం. బొడియా నాయక్, పి. క్రిష్ణ, బి. చంద్రయ్య, జి.రాములు, జి.దేవేందర్, జి.రమాదేవి, శ్రీనివాసులు, మహేష్, పత్యానాయక్,హర్షవర్ధన్, ఎస్. కృష్ణయ్య, బిబిచారి, డిఎస్ శ్రీను, ఆలయ సిబ్బంది కెనరా బ్యాంకు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి




ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ కోఆర్డినేటర్ యాదిలాల్

**ఆమనగల్లు, మార్చి27, ప్రభాతవార్త:** ఏప్రిల్ 29న నిర్వహించే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సభను పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని టీడీపీ కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ కోరారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షతన పార్టీ ఆవిర్భావ వేడుకలు జరుగనున్నాయని ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదిలాల్ మాట్లాడుతూ ఆవిర్భావ వేడుకలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రానున్నారని అన్నారు. ఆవిర్భావ సభలో పార్టీ బలోపేతం, వచ్చే ఎన్నికలకు అనుసరించవలసిన వ్యూహాలు, సన్నద్ధతతోపాటు పార్టీ పూర్వవైభవం, వివిధ అంశాల మీద అధ్యక్షులు దిశ నిర్దేశం చేయనున్నారని యాదిలాల్ వివరించారు. అలాగే తెలంగాణలో జరుగుతున్న ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ అమలు తీరుపై విశ్లేషణలు ఉంటాయన్నారు. కాగా ఆవిర్భావ సభకు భారీ ఎత్తున తెలుగుతమ్ముళ్ళు, అభిమానులు తరలిరావాలని, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టిడిపి సత్తా చాటే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని యాదిలాల్ కోరారు. కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు కాలె మల్లయ్య, ఎంగలి వేణుమూర్తి, కండె భాస్కర్, గుండ్రాతి కుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మొయినాబాద్, మార్చి 27 , ప్రభాతవార్త :** నేడు మండలంలోని పలు గ్రామాలకు కరెంట్ అంతరాయం కలుగనున్నట్లు మండల ఏఈ బానోతు ఆము ఓ ప్రకటనలో తెలిపారు, సోమవారం ఆయన వార్త పత్రికతో మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండలంలోని రెడ్డిపల్లి 33/11 కె.వి సబ్‌స్టేషన్‌తో సంబందమున్న గ్రామాలకు కరెంట్ అంతరాయం కలగనున్నట్లు తెలిపారు, రెడ్డిపల్లి, వీరన్నపేట్, చిన్నమంగళారం, కుద్బుధిన్‌గూడ, చందానగర్, మేడిపల్లి, ఎల్కగూడ, మోత్కూపల్లి గ్రామాల కరెంట్ అంతరాయం కలుగనున్నట్లు తెలిపారు, ఆయా గ్రామాలకు కరెంట్ లైన్‌కు చెట్ల కొమ్మలు పెరిగి గాలీ, వానకు ఎఫెక్టుకావడంతో ఆయా గ్రామాలకు కరెంట్ సమస్యలు తప్పడం లేదు, అందుకని ముందస్తుగా ఆయా గ్రామాలకు ఉన్న 11.కెవి, లైన్‌లకు ఆనుకోని ఉన్న చట్ల కొమ్మలను నరికివేయిస్తున్నామని తెలిపారు, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆ గ్రామాల కు కరెంట్ ఉండదని ఆ గ్రామాల ప్రజలు సహకరించాల్సిందిగా ఆయన కోరారు, అకాల వర్షాలకు ప్రజలకు ఎలాంటి కరెంట్ సమస్యలు రాకుండా ముందస్తుగా అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నామని ప్రజలు ఈ విషయం పట్ల విద్యూత్ వారికి సహకరించాలని కోరారు, కరెంట్ లేదని ఆయా గ్రామాల ప్రజలు ఫోన్‌లు చేయకుండా సహనం వహించి, ఏవైనా పనులు ఉంటే ముందస్తుగా పూర్తి చేసుకోవాలని, లేదా సాయంత్రానికి మార్చుకోవాలని ఆయన కోరారు.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 బాలికల శిక్షణ శిబిరం




పారిశుద్ధ్యం పనులను చేపడుతున్న విద్యార్థినిలు

**ఇబ్రహీంపట్నం, మార్చి 27, (ప్రభాతవార్త) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 బాలికల శిక్షణ శిభిరం ఏర్పాటు చేసి సోమవారం నాగన్‌పల్లిలో పర్యావరణ పరిరక్షణ - మొక్కల పెంపకం ఆవశ్యకత అనే అంశం చేపట్టారు. అందులోభాగంగా విద్యార్థినీలు గ్రామంలోని మొక్కల దగ్గర పాదులు తీసి నీటిని పోయడం, కలుపు మొక్కలు తీయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరివేయడం గ్రామ ప్రజల్లో పర్యావరణ అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి విజయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ... విద్య ద్వార వచ్చే అవకాశాలను అందిపుచ్చుకొని సమాజంలో ముందజలో నేటి అమ్మా యిలు ఉండాలని ఆయన అన్నారు. పర్యావరణ గురించి అవగాహనను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులతో పాటు ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఇంఛార్జీ జె.అనితారాణి, గ్రామ సర్పంచి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం మరువలేది....

**శంకర్‌పల్లి, మార్చి 27, ప్రభాతవార్త :** దేవాలయ నిర్మాణానికి దాతల సహకారం మరువలేనిదని శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ ఆత్మలింగం తెలిపారు. హైదరాబాద్ కొత్తపేటకు చెందిన కంటి శశిధర్ పటేల్ నీరజ దంపతులు అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి సోమవారం రోజున రూ.1లక్షను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేవాలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు దండు మోహన్, విశ్వేశ్వర్, ప్రవీణ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



అయ్యప్ప దేవాలయానికి చెక్కును అందజేస్తున్న శశిధర్‌పటేల్

## ప్రజల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం : సర్పంచ్ మల్లారెడ్డి



కొత్తగూడ జిపి సమావేశంలో సర్పంచ్ మల్లారెడ్డి

**కందుకూరు, మార్చి 27, ప్రభాతవార్త:** ప్రజల సహకారం పంచాయతీ కార్మికుల కృషి వలనే కొత్తగూడ గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డువచ్చిందని ఈ అవార్డు గ్రామ ప్రజల బాధ్యతను మరింత పెంచుతుందని కొత్తగూడ సర్పంచ్ సాద మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తగూడ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం గ్రామ సభ సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టవలసిన కార్యక్రమాలు సమస్యలు వివిధ అంశాలపైన సమీక్షించారు. గ్రామంలో ఉపాది హమిపథకం ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా సంఘాల వారు సంఘాలు విజయవంతంగా నిర్వర్తించుకునేలా అదికారులు కృషిచేయాలని వారికి సమస్యలు ఉంటే పంచాయతీ దృష్టికి తేవాలన్నారు. ఈ సందర్భంగా సిసి మాట్లాడుతు ద్వాక్రా భవనంలో మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరగా వాటిని పరిశీలన చేసి తగుచర్యలు తీసుకుంటామన్నారు. రైతులు, ప్రజలు ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా చొరవచూపడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిలో విశేససేవలను అందిస్తున్న పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ టి పద్మమ్మ, వార్డు సభ్యులు సునీత, హన్మంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అజీజ్, కోఅప్షన్ సభ్యులు బి బాల్‌రెడ్డి, స్థాని ప్రజా ప్రతినిదులు అధికారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో మానవాళికి ఎంతో మేలు

-ఉపాధ్యాయులు జహంగీర్



**మొయినాబాద్, మార్చి 27, ప్రభాతవార్త :** చిరుధాన్యాలతో మానవాళికి ఎంతో మేలని ప్రిన్సిపాల్ జహంగీర్ అన్నారు, మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో సోమవారం పోషణ అభియాన్ కార్యాక్రమం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యాక్రమం టీచర్ తిమ్మగల్ల లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు వారి తల్లి, దండ్రులతో నిర్వహించారు, ఈ కార్యాక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ జహంగీర్ మాట్లాడుతూ మానవాళికి చిరుధాన్యాలు ఎంతో మేలు చేస్తాయని, అన్నారు, రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయని, శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకవిలువలు అందులో దాగి ఉన్నాయని తెలిపారు, శరీరానికి కావాల్సిన పోటాషియం. జింక్, కల్షియం, ఇనుము, ఎక్కువగా చిరుదాన్యాలలో ఉంటుందన్నారు, చిరుధాన్యాలు మానవ శరీరానికి అధిక బరువును, రక్తంలో షుగర్ స్దాయిలు, కోలస్ట్రాల్, నియంత్రనలో ఉంటాయన్నారు, తల్లి, దండ్రులు, మీరు మంచి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకుంటు పిల్లలు తీసుకోనే ఆహారంలో కూడ మంచి పోషక విలువలున్న పాలు, గుడ్డు, ధాన్యగింజలు లాంటి ఆహారాన్ని ఇవ్వాలని, పిల్లలకు రోజు కచ్చితంగా చిరుధ్యాన్యాలు ఉన్న ఆహారాన్ని ఇవ్వాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆగన్వాడి టిచర్ లక్ష్మి, ప్రిన్సిపాల్ జహంగీర్, పాఠశాల ఉపధ్యాయరాలు, విద్యార్థుల తల్లి, దండ్రులు, విద్యార్దులు తధితరులు పాల్గొన్నారు.

## చిల్కూర్ గురుకులంలో అధ్యాపక ఖాళీల భర్తీకి పిలుపు

**మొయినాబాద్,మార్చి27, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులంలోని కళశాలలో ఇంటర్మీడియట్ అధ్యాపక ఖాళీలు భర్తిచేయుటకై ఇంట్రెస్ట్ ఉన్నవారు హాజరు కావాలని గురుకులాల అధికారులు పిలుస్తున్నారు. మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ రెవెన్యూలోగల గురుకుల బాలుర కళశాలలో ఇంటర్మీడియట్‌లో జె.ఇ.ఇ మరియు నీట్ శిక్షణ నివ్వడానికి అర్హులైన వారు, కావాలని కోరుతున్నారు, బోధనకు అవసరమైన జువాలజీ, గణితము బోధించగల అనుభవజ్ఞులైన అధ్యాపకులు తేది 29,3,2023 బుధవారం, నాడు ఉదయం గౌలిదోడ్డిలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర కళశాలలో ఇంటర్వ్యూకు హజరుకావాలని తెలిపారు, అభ్యర్దులు జె.ఇ.ఇ. నీట్ బోధనలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని అన్నారు, నీట్ మరియు జే.ఇ.ఇ ప్రశ్న పత్రము తయారిలో అనుభవంకలిగి ఉండాలని తెలిపారు, ఇంటర్వ్యూద్వార ఎన్నికైన అభ్యర్థులు కనీసం రెండు సంవత్సరములు ఖచ్చితంగా పనిచేయడానికి ఒప్పంద పత్రం రాసి ఇవ్వాలని అన్నారు, పైన తెలిపిన కండిషన్‌లకు అంగీకరించి ఇంటర్వ్యూకు రావాలన్నారు, గణితము మరియు జువాలజీ అభ్యర్దులు వారి యొక్క బోధన అనుభవము కలిగిన సర్టిఫికెట్‌లు, వారి విద్యార్హత సర్టిఫికెట్‌లతో రావాలని రంగారెడ్డి మరియు హైద్రాబాద్ ప్రాంతీయ సమన్వయ అధికారి డా.శారదా ఒ ప్రకటనలో తెలిపారు.

## ప్రాణస్నేహితుని జ్ఞాపకార్థం హెల్మెట్‌లు అందజేత

**నందిగామ మార్చి27,ప్రభాతవార్త :** స్నేహని కన్న మిన్న లోకాన లేదురా..అన్న సిని కవి రాసిన పాట అక్షర సత్యం,రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన ఇద్దరి స్నేహితుల కోసం వారి జ్ఞాపకార్థం హెల్మేట్‌లు వాహనదారులకు అందజేసి వారి స్నేహ బంధాన్ని చాటుకున్నారు.నందిగామ మండల కేంద్రానికి చెందిన జాంగారి మహేందర్, చేగూరు గ్రామానికి చెందిన ఆనంద్ ఇరువురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడాన్ని జీర్ణించుకోలేని షాద్‌నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో చదువుకున్న మిత్రబృందం ఆకాలంగా మృతి చెందిన మహేందర్,ఆనంద్‌ల జ్ఞాపకార్థమై షాద్‌నగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీశైలం ఆధ్వర్యంలో సోమవారం ట్రాఫిక్ నియమ నిబంధనలను తెలియజేస్తూ యువకులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,షాద్‌నగర్ మాజీ ఎఎంసి చైర్మన్ నారాయణ రెడ్డిలు మాట్లాడుతూ.... సుఖవంతమైన,సౌకర్యకరమైన ప్రయాణం కోసం వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ వాడాలని సూచించారు.చెడువ్యసనాలకు అలవాటు పడి,ట్రాఫీక్ నిబంధనలు పాటించకుండా రోడ్డు ప్రమాదాలకు గురై తల్లిదండ్రులకు పుత్రశోకం మిగోల్చోద్దన్నారు.ఈ కార్యక్రమంలో బీఎం కళాశాల విద్యార్థులు, ప్రశాంత్,శ్రీకాంత్,శరత్,రఘు,చోటు విక్రం ,రవి,శ్రీను,అంరీష్,నందిగామ ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్,హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.



ప్రాణ స్నేహితుల జ్ఞాపకార్థం హెల్మెంట్స్ అందజేస్తున్న బిఎం కళశాల పూర్వ విద్యార్థులు

## రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలి



గుంతలమయంగా అధ్వాన్నంగా మారిన రహదారి దృశ్యం

**యాచారం, మార్చి 27 ప్రభాతవార్త**

గుంతలమయమైన రోడ్లతో ప్రయాణీకులు నరకయాతన అనుభవిస్తున్నారని మంతన్‌గౌరెల్లి, మంతన్‌గౌడ్, కేస్లీతండా, మీసాల తండా, నూన్సావత్ తండా, భానుతండాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని మాల్ - మంతన్‌గౌరెల్లి గ్రామాలకు వెళ్లే దారిలో బ్రిడ్జికి వెళ్లే ముందు బీటీ రోడ్డు గుంతలు గుంతలుగా మారింది. సదరు స్థలంలో ప్రమాదకర మూలమలుపు ఉండడంతో తరుచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో నిత్యం ఎంతో మంది ప్రయాణీకులు ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. అధ్వాన్నంగా మారి రోడ్డు మరమ్మత్తుల విషయంలో సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలు పోతే కానీ మా సమస్య పట్టదా అని నిలదీస్తున్నారు. సంబంధిత గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే తాత్కాలిక మరమ్మత్తులు చేసి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## అజాధిక అమృత్ మహోత్సవం



కోట్‌పల్లి మండల కేంద్రంలో అజాధిక అమృత్ మహోత్సవంలో మహిళలకు శిక్షణ, కార్యక్రమం

**కోట్‌పల్లి, మార్చి 27 ప్రభాతవార్త;**

అజాధిక అమృత్ మహోత్సవం కార్యక్రమంలో బాగంగా సోమవారం నాడు కోట్‌పల్లి మండలం కేంద్రంలో మహిళా సమైఖ్య అధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ లావాదేవీల పైన అవగాహన మరియు శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్బంగా మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ మాట్లాడుతూ. వికారాబాద్ జిల్లాలోని మొట్ట మొదటిగా కోట్‌పల్లి మండల సమైఖ్య అధ్వర్యంలో డిజిటల్ లావాదేవీలు ఎలా నిర్వహించుకోవాలని అని మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కోట్‌పల్లి సర్పంచు నక్కల విజయలక్ష్మి, ఏపీయం శివయ్య, సీసీలు బీమ్లా నాయక్, గణేష్, హన్మంత్‌రెడ్డి, అంబుజ, సునీత, గ్రామ సంఘం అధ్యక్షులు వార్డ్ సభ్యులు, మహిళ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,

## ప్రజలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి : సిపిఎం

**తాండూరు టౌన్ మార్చి27, ప్రభాతవార్త :**

డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తుల కౌంటర్ల దగ్గర ప్రజలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని లబ్ధిదారులకు సరైన ప్రభుత్వ అధికారుల అట్టెస్టేడ్ ముద్ర ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తాండూరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుల శ్రీనివాస్ మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తు విషయంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని సోమవారం తాండూరు పట్టణంలో ప్రభుత్వ అధికారులు డబుల్ బెడ్ రూమ్‌ల దరఖాస్తుల కోసం కౌంటర్లు ఏర్పాటు చేశారు. కాని ఎండాకాలన్ని దృష్టిలో పెట్టుకొని కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గం అని అన్నారు. లబ్ధిదారుల నుండి తీసుకుంటున్న దరఖాస్తులకు రసీదు కూడా సక్రమంగా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని దీని జిల్లా కలెక్టర్ దృష్టి సాధించి చర్యలు తీసుకోవాలని తాండూరు పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ దరఖాసునత కౌంటర్ల దగ్గర ప్రజలకు కనీస సౌకర్యాలు తాగునీరు టెంట్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా మీసేవ అధికారుల దరఖాస్తు ఫామ్‌లపై విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నారని అక్రమ పద్ధతిలో డబ్బులు వసూలు చేస్తున్న మీ సేవలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజావాణిలో 7 ఫిర్యాదులు



రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్

**కొడంగల్ రూరల్, మార్చి 27 (ప్రభాతవార్త) :**

భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో రైతులు 7 ఫిర్యాదులను అధికారులకు అందించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో పలువురు రైతులు భూ సంబంధిత సమస్యలపై 7 ఫిర్యాదులను తహసీల్దార్ బుచ్చయ్యకు అందించారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ సురేశ్, ఆర్ఐ రాంచందర్‌రావు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగ్గరామస్వామి రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

**షాబాద్, మార్చి 27, ప్రభాతవార్త :**

షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో కొలువుదీరిన శ్రీబుగ్గరామేశ్వర స్వామి ఆలయ రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెల్లవారు జామున కొమరబండ గ్రామం నుండి శ్రీబుగ్గరామేశ్వర స్వామి దేవాలయం వరకు ఈ రథోత్సవం కొనసాగింది. ఈ ఉత్సవంలో భక్తులు భజనలు, కోలాట నృత్యాలతో స్వామివారిని కీర్తిస్తూ కోలాహలంగా పాటు పాడుకుంటూ రథోత్సవంలో పాల్గొన్నారు. మరో మూడు రోజులు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాసులు తెలిపారు. ఈరథోత్సవానికి సమీప గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ ఆవాంఛదేవేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## అనంతగిరి గట్‌లో వాహనం బోల్తా

**ధారూర్ మార్చి27, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా ధారూర్ మండలంలోని అనంతగిరి గట్‌పై బ్రేకులు ఫెయిల్ అయి అదుపుతప్పి తుఫాన్ కెఎ 29 ఎం 5057 వాహనం లోయలో బోల్తా పడ్డ సంఘటన ఆదివారం రాత్రి 2 గంటలకు చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న వికారాబాద్ సిఐ టంగుటూరు శ్రీను, ధారూర్ ఎస్సై సంతోష్ కుమార్ ఘటనా స్థలానికి వెళ్లి సహాయ చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని వికారాబాద్ ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు.

# శ్రీతిరుమల నాథస్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -ఆలయ పున: నిర్మాణ భూమిపూజలో ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పిలుపు

**పూడూరు, మార్చి 27, ప్రభాతవార్త :**

పూడూరు మండలం రాకంచెర్లలో వెలసిన శ్రీతిరుమల నాథస్వామి (యోగానంద లక్ష్మీ నర్సింహ్మాస్వామి) దేవస్థానం అభివృద్ధికి ప్రతిఒక్కరు కృషిచేయాలని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. సర్వ శ్రేయోనిధి నుండి రూ.50 లక్షల నిధులతో మంజూరి అయిన శ్రీతిరుమల నాథస్వామి (యోగానంద లక్ష్మీ నర్సింహ్మాస్వామి) ఆలయం పున: నిర్మాణపు పనులకు ఆలయ కమిటీ చైర్మన్ జాజుల నర్సింలు ముదిరాజ్, సర్పంచ్ కమ్లీబాయిపెంటయ్యతో కలిసి సోమవారం భూమి పూజచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీయోగానంద లక్ష్మీ నర్సింహ్మ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ తెలంగాణలోనే ప్రసిద్ధిచెందిన శ్రీ రాకంచెర్ల తిరుమల నాథస్వామి దేవస్థానం నిర్మాణానికి ప్రభుత్వంకూడా ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ దేవస్థానంలో వెలసిన స్వామి వారిని స్మరిస్తూ శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారు రచించిన సంకీర్తనలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రసిద్ధిచెందినవని వివరించారు. ఆలయం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కుల, మతాలు రాజకీయ పార్టీలకు అతీతంగా ఆలమ అభివృద్ధికి కృషిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లేశం, జడ్పీటీసి మేఘమాల గుప్తా, ఎంపిటిసి సిరిదేవిక, ఆలయ కమిటీ సభ్యులు రాంగోపాల్, యాదయ్య, నర్సింలు, చాందీబాయి, పెద్ద ఉమ్మెంతాల పీఠాధిపతి వెంకటదాసులవారు, ఈఓ నరేందర్, ఎఈ తులసీరాం, పూడూరు, పరిగి, దోమ, కుల్కచెర్ల గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, భజన మండలీలు పాల్గొన్నారు.



పూడూరు మండలం రాకంచెర్లలో శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహ్మాస్వామి దేవాలయం పున: నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, పక్కన సర్పంచ్ కమ్లీబాయి. ఆలయ చైర్మన్ జాజుల నర్సింహ్మ, ఎంపిపి మల్లేశం తదితరులు

# పేదలకు పట్టాలు ఇచ్చేవరకు పోరాటం

### -సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు దర్నా చేసిన వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ కార్యవర్గ సభ్యులు రామస్వామి

**చేవెళ్ళ మార్చి 27, ప్రభాతవార్త :**

పేద ప్రజలు వెసుకున్న గుడిసెలకు పట్టాలను ఇచ్చేవరకు తమ పోరాటం ఆగదని, పేద ప్రజలకు పట్టాలను ఇచ్చేవరకు నిరంతంర పోరాటం చేస్తుంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు దర్నా చేశారు. తమకు పట్టాలను అందించాలని ఆర్డిఓ కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ పేదలకు పట్టాలను ఇవ్వకుంటే రానున్న రోజుల్లో ప్రభుత్వంకు తగిన గుణపాఠం చేబుతామన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలను ఇచ్చి ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం కబ్జాదారులకు వత్తాసు పలుకుతుందని, నిరుపేదలకు మొండిచేయి చూపిస్తుందన్నారు. పేదలకు పట్టాలను ఇప్పింతవరకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. పేదలకు న్యాయం చేయాలని కోరుతుంటే సంబందిత అధికారులు కెసులు నమోదు చేస్తున్నారన్నారు. కెసులకు భయపడేదిలేదని, జైలుకు వెళ్లటానికి కూడ సిద్దంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం పేదలకు పట్టాలను ఇచ్చేవరకు పోరాటం కోనసాగిస్తామన్నారు. చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య స్పందించి పేదలకు పట్టాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా అద్యక్షుడు అంజయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య, రుక్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి క్రిష్ణాగౌడ్, రాములు గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి శివయ్య, మండల మహిళ సంఘం అద్యక్షురాలు మంజుల తదితరులు పాల్గోన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే రోల్ మోడల్

### -పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**యాలాల మార్చి 27, ప్రభాతవార్త :**

అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే రోల్డ్ మోడల్‌గా నిలిచిందని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం యాలాల మండలంలోని రాస్నం, గంగాసాగర్, సంగాయిపల్లి తాండ, పగిడియాల్, బాగైపల్లి, అచ్చుతాపూర్ తదితర గ్రామాల్లో పల్లెపల్లెకు పైలెట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఆయా గ్రామల్లో లక్షల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకు స్థాపన, ప్రారంక్షత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగ పైలెట్ ఆయా గ్రామల్లోని వీధుల గుండా పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామానికి వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.50లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలో గ్రామల్లో పనులు ప్రారంభించన్నుట్లు ఆయన వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికే పల్లె పల్లెకు పైలెట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రెండు మూడు నెలల్లో గ్రామల్లో కోట్ల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేసి గ్రామాల రూపురేఖలు మారుస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయా గ్రామల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో రోహిత్ రెడ్డి మాట్లాడుతూ...సిఎం కెసిఆర్ ఆద్వర్యంలో తెలంగాణలో అభివృద్ది, సంక్షేమ పథకాలు అర్హులకు అంది బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిశానిర్దేశం చేస్తుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో వ్యవసాయానికి పెద్దపీత వేసిందని చెప్పారు. రైతు బంధు, రుణమాఫీ, రైతు భీమా, ప్రకృతి వైరిత్యాలలో రైతులను ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఆయన చెప్పుకొచ్చారు. ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు అభివృద్దితో తెలంగాణ దూసుకుపోతుందని ఆయన తెలిపారు. ఒక్కో గ్రామానికి రూ.50 లక్షలతో పాటు అవసరమైన గ్రామంలో అదనంగా నిధులు వెచ్చించి అభివృద్ధి చేట్టనున్నట్లు పైలెట్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ వర్తించేలా తానే శ్రద్ద చూపుతానని భరోసా ఇచ్చారు. గ్రామాల అభివృద్ధితో పాటు వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరినీ అదుకుంటానాని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకు ముందు గ్రామల్లో పర్యటించిన ఆయన ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలను ఓపికగావిన్న ఆయన త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా, గ్రంధాలయ చైర్మన్ రాజుగౌడు, లాలూ ముది రాజ్, వైస్ ఎంపిపి రమేష్, మాజీ ఎంపిటిసి సభ్యులు, ఉప సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులు, మండల పార్టీ అధ్య క్షులు రవీందర్‌రెడ్డి, సర్పంచులు సురేఖ కావలి, మధుసూధ్‌రెడ్డి, బసిరెడ్డి, గంగా సాగర్ జనార్ధన్, నాయకులు జనార్ధన్‌రెడ్డి, యూత్‌వింగ్‌నాయకులు ప్రవీణ్‌కుమార్, దేవనూర్ ఆశన్న, మంత్రి వెంకటయ్య, ఎంపిటిసి సభ్యులు పగిడియాల్ రాము లు ప్రభాకర్, నర్సిములు గౌడు, కోటం రాంచంద్రారెడ్డి, ఎంపిటిసిలు, కోఅప్షన్ సభ్యులు అక్బర్‌బాబా, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రాస్నం గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైలెట్

## గ్రామాభివృద్ధే మా ధ్యేయం : సర్పంచ్ లక్ష్మీరమేష్

**షాద్‌నగర్, మార్చి 27, (ప్రభాతవార్త) :**

గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని, అందుకు పాలకవ ర్గ సహకారంతో, ప్రజల ఆశీస్సులతో నిరంతరం శ్రమిస్తామని ఫరూఖ్‌నగర్ మండల అయ్యవారిపల్లి గ్రామ సర్పంచి లక్ష్మీ రమేష్ అన్నారు. ఇటీవలే గ్రామంలో జరిగిన పలు అభివృద్దులకు గాను దిన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ అవార్డులను కైవసం చేసుకున్న సందర్భంగా సోమవారం గ్రామ సర్పంచి లక్ష్మీరమేష్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులకు, పంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా సర్పంచి లక్ష్మీరమేష్ మాట్లాడుతూ... గ్రామాన్ని అభివృద్ధి చేయాలంటే ప్రజల ఆశీస్సులు, పాలకవర్గ సభ్యుల సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటేనే సాధ్యమవుతుందని, అందుకే మా గ్రామ పంచాయతీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ముజఫర్ ఉన్నిసా, ఉప సర్పంచి ఉమ మహేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు విజయేందర్‌రెడ్డి, గాలి నర్సింలు, మంజుల, అనంతమ్మ, జి.మోహ న్‌రెడ్డి, వెంకటయ్య, నర్సరీ వన సేవక్ చంద్ర కాంత్, అంగన్‌వాడీలు వెంకటలక్ష్మీ, అంజమ్మ, గ్రామ పెద్దలు పులుసు మామిడి నర్సింలు, చీమల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ.25 వేలు విరాళం

**పెద్దేముల్, మార్చి 27, ప్రభాతవార్త:** అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ. 25 వేలు విరాళం అందజేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదారం సంజీవరెడ్డి అభినందనీయులని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మాజీ వార్డు మెంబర్ హన్మప్ప, జైపాల్ తదితరులు అన్నారు. పెద్దేముల్ మండలం గోపాల్‌పూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహం ఇప్పించగా, విగ్రహ పిల్లర్ నిర్మాణం కోసం స్థానిక బిఆర్ఎస్ నాయకుడు సంజీవరెడ్డి సోమవారం రూ. 25 వేల చెక్కును సంఘ సభ్యులకు అందజేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, సంజీవరెడ్డి సహకరించడం హర్షనీయమని కొనియాడారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

**ఆమనగల్లు, మార్చి27, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం స్థానిక వ్యవసాయాధికారులు పర్యటించి పంటలను పరిశీలించారు. ఏఓ అరుణకుమారి ఏఈఓలు సాయిరాం, సాయితేజతో కలిసి మండలంలోని సింగంపల్లి, శెట్టిపల్లి గ్రామాలలో పర్యటించి వరి, వేరుశెనగ, మామిడితోపాటు ఇతర పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సాగులో ఎదురౌతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను అధికారులు వివరించారు. సస్య రక్షణ చర్యలు చేపట్టడం వలన పలు సమస్యలకు చెక్ పెట్టవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతులు గజ్జె పద్మమ్మ, బొడిగళ్ళ జంగయ్య, చింతకింది చంద్రయ్య, గుంపని శ్రీనివాస్, శెట్టిపల్లి చెన్నమ్మ, కొమ్ము బక్కయ్య ఉన్నారు.



పంటలను పరిశీలిస్తున్న ఏఓ అరుణకుమారి

# ఆదాయం పెంపుతో అభివృద్ధి సాధించాలి

### -మున్సిపల్ పరిధిలో మొక్కలు పెంపునకు చర్యలు తీసుకోవాలి
### -రూ.3.89కోట్లతో కొడంగల్ మున్సిపల్ బడ్జెట్‌కు అమోదం
### -మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

**కొడంగల్, మార్చి 27ప్రభాతవార్త**

ప్రభుత్వం అందిస్తున్న నిధుల సద్వినియోగంతో పాటు మున్సిపాలిటీ ఆదాయం పెంపుతో మరింత అభివృద్దిని సాధించేందుకు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం స్థానిక వెటర్నరీ హాల్‌లో మున్సిపల్‌లో మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అద్యక్షతన ఏర్పాటు చేసిన మున్సిపల్ వార్షి బడ్జెట్ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిధిగా హజరైయ్యారు. ఈ సందర్బంగా కొడంగల్ మున్సిపల్ వార్షిక బడ్జెట్‌కు మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్‌లు అమోదించారు. అంతకుముందు మున్సిపల్ ఏఈ ఖాజా బడ్జెట్ పద్దులను సమావేశంలో ప్రవేశపెట్టారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సాధారణ అంచనా బడ్జెట్, గత ఏడాదికి సంభందించిన సవరణ బడ్జెట్ గణాంకాలను అధికారులు వివరించారు. రానున్న ఏడాదిలో రూ.3.89కోట్ల ఆదాయం ఉంటే అందులో రూ.3,76 కోట్ల ఖర్చు అంచనా వ్యయంపై అధికారులు సూచించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం సాధారణ బడ్జెట్, 2022-23 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్‌లను కౌన్సిల్ సమావేశంలో సభ్యులు అమోదించారు. 31మార్చి2024 నాటికి మున్సిపల్ ఖాతాలో రూ.13.40 లక్షలు మిగులు బడ్జెట్ ఉంటుందని కమీషనర్ సభకు వివరించారు. పురపాలక ఆదాయం నుంచి వేతనాలు, పారిశుద్ద్య నిర్వహణ, విద్యుత్ బిల్లులు, రుణ వాయిదాల చెల్లింపులతో పాటు హరితహారం పనుల నిర్వహణ ఉంటుందని కమీషనర్ పేర్కొన్నారు. మున్సిపాలిటీలో విలీన గ్రామాలు, అభివృద్ది చెందని ప్రాంతాలు, బలహీన వర్గాలు, మైనార్టీ వర్గాలు నివాసం ఉంటే ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. పార్కులు, వైకుంఠధామాల అభివృద్దితో పాటు ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, సమీకృత సంతల అభివృద్ది, డంపింగ్ యార్డుల నిర్వహణ తదితర వాటికి నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్, న్యూ అసైన్‌మెంట్, రివిజన్, నల్లబిల్లులు, ఖాళీ స్థలాల క్రమ బద్దీకరణ, పట్టణ ప్రగతి నిధుల ద్వారా ఆదాయ వనరులు సమకూర్చుకుంటున్నట్లు తెలిపారు. ఉద్యోగుల వేతనాలు, తాగునీటి సరఫరా ఖర్చు, విద్యుత్ బిల్లులు, బోర్ల మరమ్మత్తులు, డంపింగ్‌యార్డు నిర్వహణ, ఇతర ఖర్చులు పెరిగినట్లు తెలిపారు. కాగా సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు వెంకట్‌రెడ్డి, శంకర్ నాయక్‌లు మాట్లాడుతు మున్సిపల్ పరిధిలో చేపట్టే పనులకు సంబందించి ముందుగా సభ్యులకు సమాచారం అందించి పనులు చేపడితే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు విలీన గ్రామమైన పాతకొడంగల్‌లో ప్రస్తుతం ఉన్న వాటర్ ట్యాంకుకు అదనంగా మరో ట్యాంకు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు మున్సిపల్ అభివృద్దికిగా ప్రభుత్వం అందిస్తున్న నిధుల్లో 10శాతం హరితహారానికి కేటాయించి మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ డీఈ రంగనాథం, మున్సిపల్ కౌన్సిలర్‌లు శ్రీలతాయాదవ్, రమేష్, రహెత్‌బేగం, ప్రభాకర్‌గౌడ్, సులోచన, సాయిప్రసన్న, మునీర్‌లతో పాటు అధికారులు భరత్‌కుమార్, క్రాంతి, నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

## రైతులు భూ సమస్యలను ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలి

### -తహసీల్దార్ షర్మిల



ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు తీసుకుంటున్న తహసీల్దార్.

**బొంరాస్‌పేట్, మార్చి27, ప్రభాతవార్త :**

రైతులు తమ భూ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ద్వార పరిష్కరించుకోవాలని బొంరాస్‌పేట్ మండల తహసీల్దార్ షర్మిల అన్నారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు ప్రతి సోమవారం నాడు ఉదయం 10గంటల 30నిమిషల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు తహసీల్దార్ కార్యలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సోమవారం నాడు వివిధ గ్రామాలకు చెందిన 10 దరఖాస్తులు రావడం జరిగిందని, రైతుల భూమి సమస్యలు ఏవైన ఉంటే తహసీల్దార్, తమ సిబ్బందిని సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమే తెలిపారు. మీ సమస్యలపై విచారణ చేసి మీ సమస్యను పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఏర్పుమళ్ళ గ్రామంలోని 82,111,369, సర్వే నంబర్లను సర్వే చేయించి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని తహసీల్దార్ షర్మిల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవిచారి, సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు పాల్గోన్నారు.

## భుత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేద్దాం



మాట్లాడుతున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి.

**షాద్‌నగర్, మార్చి 27, (ప్రభాతవార్త) :**

షాద్‌నగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు హాల్‌లో ఏర్పాటు చేసిన భుత్ స్వశక్తి కరణ అభిఆన్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని స్థానిక బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ చంద్రశేఖర్, స్థానిక నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్బంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ... గ్రామీణ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తేనే రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తుందని, అందుకు ప్రతి కార్యకర్త, నాయకులు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అందెబాబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశోక్‌గౌడ్, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, భూపాలచారి, వెంకటేష్ గుప్త, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి తెదెపాతోనే

**తాండూరు, మార్చి 27, ప్రభాతవార్త :**

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎంతగానో కృషి చేసిందని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ రాష్ట్ర పరిశీలకులు బక్కని నర్సింలు అన్నారు. తాండూరులో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సోమవారం పట్టణంలోని మాణిక్‌నగర్, ఎంసీటి కాలనీ, పాతతాండూరులో చేపట్టిన ఇంటింటికి తెదెపా కార్యక్రమంలో ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ రాష్ట్ర పరిశీలకులు బక్కని నర్సింలు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు గూడెం సుభాష్ యాదవ్, తాండూరు నియోజకవర్గ ఇంచార్జ్ సూరజ్‌సింగ్ ఠాకూర్, చేవెళ్ల ఇంచార్జ్ వెంకట్‌రెడ్డి, పరిగి ఇంచార్జ్ చంద్రయ్య, వికారాబాద్ ఇంచార్జ్ దివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న సంకల్పానికి కట్టుబడి ప్రజల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎంతగానో కృషి చేసిందని గుర్తు చేశారు. దున్నే వాడిదే భూమి అని ఆడ పిల్లలకు సమాన హక్కులను కల్పించడమే కాకుండా మహిళల అభ్యున్నతి కోసం డ్వాక్రా సంఘాలను ఎర్పాటు చేసింది తెదెపా పార్టీనే అని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి సాధించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో, మోసపూరిత హామీలతో గద్దెనెక్కి అందుకు భిన్నంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. అప్పటికి ఇప్పటికి పేదలకు అండగా ఉండేది తెలుగుతేశం పార్టీ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో తెదెపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు